MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 2-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## పటాన్ చెరులో నువ్వా..! నేనా..!

# రాజకీయ పోరు

## గూడెం వర్సెస్ కాట-హీట్ పెరిగిన రాజకీయాలు

- గూడెం ప్రెస్ మీట్‌పై కాట ఫైర్
- ఆధారాలు లేని ఆరోపణలు-కాట విమర్శ
- మా కుటుంబం మచ్చలేనిది-కాట క్లారిటీ
- కేసీఆర్ ని అడగండి మా కుటుంబం గురించి చెపుతాడు
- గూడెం మహిపాల్ రెడ్డి కి రాజకీయ భిక్ష పెట్టింది మా కుటుంబమే
- హరీష్ రావు స్క్రిప్ట్ రాసిస్తే మహిపాల్ రెడ్డి చదవడం హాస్యాస్పదం
- హరీష్ రావు కి అసెంబ్లీలో ప్రజల సమస్యలపై చర్చ చేయాలంటూ సూచన
- భూ వ్యవహారాలపై సంచలన ఆరోపణలు చేసిన కాట శ్రీనివాస్ గౌడ్
- 62, 178, 453 సర్వే నంబర్లపై వివాదం
- ఇంద్రేశం భూముల అమ్మకంపై ఆరోపణలు
- ఆమీన్పూర్ చిత్రపురి కాలనీలలో రిజిస్ట్రేషన్ వివాదం
- మార్కెట్ షాపుల లైసెన్సులు ఇవ్వడంలో భారీ స్కాం చేశారని ఆరోపణలు
- 344 షాపులు-20 నుంచి 25 కోట్ల స్కాం చేశారని ఆరోపణలు
- ఒక్కో షాపుకు 10-15 లక్షలు వసూలు చేశారంటూ ఆరోపణలు
- నా ఆరోపణలు నిరూపిస్తా-నువ్వు చేస్తావా..? అంటూ కాట గూడెం కి సవాల్
- శివాలయంలో తేల్చుకుందాం అంటూ ఓపెన్ ఛాలెంజ్
- ఆస్తులపై ఓపెన్ డిబేట్‌కు కాట సిద్ధం గూడెం మహిపాల్ రెడ్డి సిద్ధమా
- ఈడీ ఆస్తులను అటాచ్‌మెంట్ చేయలేదా అంటూ ప్రశ్నలు
- వ్యక్తిగత అవసరాలకు రేవంత్ రెడ్డి పేరు వాడుకున్నవని విమర్శలు
- నువ్వు రాజకీయ శకునివి, కాట ఘాటు వ్యాఖ్యలు పార్టీ మార్పులపై ప్రశ్నలు
- 10 రోజుల్లోనే ప్రజల మద్దతుతో లక్ష ఓట్లు సాధించ
- రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రా... అంటూ సవాల్
- సర్పంచ్ పదవిపై కుట్ర చేశారు, ఒక కలెక్టర్
- బీఆర్ఎస్‌లో చేరమన్న ఒత్తిడి చేశాడు

నీ వెనుక దొంగల బ్యాచ్-కాట వ్యాఖ్యలు,

- నీ బండారం బయట పెడతాం అని హెచ్చరిక
- కుటుంబ సభ్యులను లాగడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాట
- రేపు 11 గంటలకు శివాలయం కి రా.. చీము నెత్తురు ఉంటే అంటు సవాల్
- ప్రెస్ మీట్లో నిప్పులు చెరిగిన కాట శ్రీనివాస్ గౌడ్







**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 1:**

పటాన్ చెరు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతూ సంచలన ఆరోపణలు చేశారు. తన నివాసంలో బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కాట శ్రీనివాస్ గౌడ్ ఒక్కో అంశాన్ని ప్రస్తావిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "గూడెం మహిపాల్ రెడ్డి ప్రెస్ మీట్ పూర్తిగా పసలేనిదని విమర్శలు ఎక్కుపెట్టారు. ఆధారాలు లేకుండా గాల్లో పేపర్లు చూపించడం తప్ప మరేం లేదు" అని మండిపడ్డారు. "మా కుటుంబం మచ్చలేని కుటుంబం అని అన్నారు. మా తాతల కాలం నుంచి రాజకీయాల్లో ఉన్నాం. మా స్థాయి గురించి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ని అడిగితే చెబుతారు" అని గుర్తు చేశారు. ఇక గూడెం మహిపాల్ రెడ్డిపై వ్యక్తిగతంగా కూడా దాడి చేస్తూ.. "నువ్వు రాజకీయాల్లో లేనప్పుడు మేము ఉన్నాం అని అన్నారు.

## ఇండ్ల స్థలాల కోసం ఆమరణ దీక్షకూ టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధం

- జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏ ఉద్యమమైనా రెడీ
- దశల వారీ పోరాటానికి ఫెడరేషన్ కార్యాచరణ
- అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇతర సమస్యలపైనా పోరాటం
- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి



## నూతన ఎస్సై లక్ష్మీనారాయణని సన్మానించిన మండల నాయకులు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి నూతనంగా విచ్చేసిన ఎస్సై(ఎస్హెచ్ఓ)లక్ష్మీనారాయణకిమండల నాయకులు బుధవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు యాస ఇంద్రారెడ్డి,ఆత్మకూరు గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్,చిన్నం యాదగిరి, మురారి శెట్టి సందీప్,లోడీ ప్రదీప్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# పటాన్ చెరులో నువ్వా..! నేనా..! రాజకీయ పోరు


నీకు మా కుటుంబం రాజకీయ భిక్ష పెట్టిందని గుర్తు చేశారు. మా కుటుంబ సభ్యుల పేర్ల మీద కాలనీలు ఉన్నాయి" అని పేర్కొన్నారు. హరీష్ రావు పేరును ప్రస్తావిస్తూ, "హరీష్ రావు స్క్రిప్ట్ ఇస్తే గూడెం మహిపాల్ రెడ్డి చదువుతాడు తప్ప గూడెం మహిపాల్ రెడ్డి వద్ద సబ్జెక్ట్ లేదని అన్నారు. ఈ దొంగలకు సపోర్ట్ చేయొద్దని హరీష్ రావుకు సలహా ఇచ్చానని చెప్పారు. తెలంగాణ ఉద్యమ కారుల, ప్రజల సమస్యలపై అసెంబ్లీలో చర్చించమని చెప్పాను" అని అన్నారు. "62 సర్వే నంబర్‌లో బై నంబర్లు వేసి రిజిస్ట్రేషన్ చేశారని మరోసారి చెప్పారు. ఇంద్రేశం ప్రాంతంలో 453 సర్వే నంబర్‌లో 1.12 గుంటల భూమిని అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. 178 సర్వే నంబర్‌లో డబుల్ రిజిస్ట్రేషన్లు చేశారు" అని ఆరోపించారు. ఇంకా, "అమీన్పూర్ చిత్రపురి కాలనీలలో పార్కులు, రోడ్లు కూడా తమ్ముడి పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు" అని అన్నారు. మార్కెట్ లైసెన్సుల వ్యవహారంపై కూడా తీవ్ర ఆరోపణలు చేస్తూ.. "పటాన్ చెరు మార్కెట్‌లో 344 షాపుల లైసెన్సుల జారీ లో 20 నుంచి 25 కోట్ల రూపాయల స్కాం జరిగింది. ఒక్కో షాపుకు 10 నుంచి 15 లక్షలు తీసుకుని లైసెన్సులు ఇచ్చారు" అని పేర్కొన్నారు. ఇంకా సవాల్ విసురుతూ... "నేను చేసిన ఆరోపణలు నిరూపిస్తాను నువ్వు నా మీద చేసిన ఆరోపణలు నిరూపిస్తావా?" అని ప్రశ్నించారు. "రేపు ఉదయం 11 గంటలకు శివాలయానికి రాడ తడి బట్టలతో గుడిలోకి వచ్చి ఎవరు నిజాయితీ గలవారో తేల్చుకుందాం" అంటూ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. "2014 నుంచి 2023 వరకు నీ ఆస్తులు, నా ఆస్తులు బయటపెడదాం. నీ ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది నిజం కాదా?" అని నిలదీశారు. "నీ అవసరానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టూ తిరిగావు. నీవు రాజకీయ శకునిలా వ్యవహరిస్తున్నావు" అని ఘాటు విమర్శలు చేశారు. కాట శ్రీనివాస్ మరింతగా తీవ్రంగా మాట్లాడుతూ.. "కాంగ్రెస్‌లో ఉన్నట్టు నటించి వెన్నుపోటు పొడిచావు.



ఇప్పుడు ప్రజల పార్టీ అంటున్నావు-నీవు ఏ పార్టీకి చెందినవాడివో చెప్పు" అని ప్రశ్నించారు. తన రాజకీయ ప్రయాణాన్ని ప్రస్తావిస్తూ.. "నాకు ఎన్నికల్లో 10 రోజుల ముందే సీటు వచ్చిందని చెప్పారు. కార్యకర్తలను నమ్ముకున్నాను. అందుకే ప్రజలు నాకు లక్ష ఓట్లు వేశారు" అని అన్నారు. గూడెం మహిపాల్ రెడ్డికి నేరుగా సవాల్ విసురుతూ... "దమ్ముంటే రాజీనామా చెయ్యి మళ్లీ ఎన్నికలకు రాడ 30 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తాను" అని ప్రకటించారు. తనపై జరిగిన కుట్రల గురించి మాట్లాడుతూ... "నా సర్పంచ్ పదవిపై కుట్రలు చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరమని ఒక కలెక్టర్ ద్వారా ఒత్తిడి తెచ్చారు. నేను ఒప్పుకోకపోతే నాపై కుట్రలు చేశారు" అని ఆరోపించారు. ఇంకా తీవ్ర హెచ్చరికలు చేస్తూ.. "నిన్ను వదిలే ప్రసక్తే లేదు. నీ బండారం మొత్తం బయట పెడతామని హెచ్చరించారు. నువ్వు బాత్రూమ్‌లో కూర్చుని ఏడ్చే రోజులు వస్తాయి" అని హెద్దేవా చేశారు. "వేల కోట్లు దోచుకున్నానువ్వే ఇట్లా ఉంటే నిజాయితీగా బ్రతికే నేను ఎలా ఉండాలి? అని పునరుద్ఘాటించారు." కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి లాగడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. "మా వదినకు మాటలు నేర్పించి మాట్లాడించారు. మా కుటుంబ సభ్యులను ఇందులోకి ఎందుకు లాగుతావు?" అని నిలదీశారు. "పటాన్ చెరులో నువ్వా..! నేనా..! తేల్చుకుందాండ చీము నెత్తురు ఉంటే రా!" అంటూ కాట శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా సవాల్ విసరడంతో పటాన్ చెరు రాజకీయాలు ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారాయి.

# ఇండ్ల స్థలాల కోసం ఆమరణ దీక్షకూ టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యంగా టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్- హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. దీనిలో భాగంగా ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమవుతోందని వెల్లడించారు. ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఇండ్ల స్థలాల సాధన కోసం దశల వారీ పోరాటాలు చేపడుతామని తెలిపారు. తొలుత సంతకాల సేకరణతో కార్యక్రమాన్ని ప్రారంభించి వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతామని అన్నారు. ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు, మంత్రుల క్యాంపు కార్యాలయాలు, కలెక్టరేట్ ముట్టడి, అంతిమంగా ఆమరణ నిరాహార దీక్షలు చేపడుతామని వెల్లడించారు. అలాగే అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, స్కూల్, కళాశాలల ఫీజుల్లో రాయితీ... తదితరాంశాలపై కూడా సమావేశం చర్చించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న హెల్త్ కార్డులు అత్యవసర పరిస్థితుల్లో ఏరకంగానూ జర్నలిస్టులకు ఉపయోగపడటం లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు సైతం హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ల విషయంలో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక కార్డులు ఇస్తున్నామని ప్రకటిస్తూనే... మరోవైపు నిబంధనల పేరుతో ప్రభుత్వం కొర్రీలు పెడుతోందని తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల కార్డులు ఉంటే వాటిని 44 వేలకు పెంచుతున్నట్లు ప్రకటిస్తూ... అర్హతలు, నిబంధనల పేరుతో కోత విధించే చర్యలు ఏమాత్రం సహించరానివని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో కొనసాగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ కొనసాగే నిరసన కార్యక్రమాలు అన్నింటికీ జర్నలిస్టులు జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం ఇండ్ల స్థలాల కోసం ఇటీవల 14 రోజుల పాటు రిలే నిరాహార దీక్ష చేసిన సంఘం సభ్యుడు కొరకొప్పుల రాంబాబును జిల్లా కమిటీ సన్మానించింది. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవి కిరణ్, టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ బాలకృష్ణ, నలుబోల మధుశ్రీ, జిల్లా సహాయ కార్యదర్శులు కూరాకుల గోపి, జక్కంపూడి కృష్ణ, కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గణేష్, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షులు తురగ మూర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దగ్గుబాటి మాధవరావు, నూకల రామచంద్ర మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు షేక్ జానీ పాషా, కొత్త యాకేష్, మోహన్ రావు, బంకా వెంకటేశ్వర్లు, కే అచ్చిరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఫతేనగర్ లో ఘనంగా ఉత్తర జన్మ నక్షత్రం కార్యక్రమాలు

**పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, ఏప్రిల్ 01 (క్రైమ్ మిర్రర్) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫతేనగర్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర వేడుకలు శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఉత్తర జన్మ నక్షత్రం సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయం దేవస్థానంలో ఉన్న అయ్యప్ప స్వామి వారికి ఫతేనగర్ గురు స్వాములతో కలిసి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. అలాగే కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, కరుణాకర్, గట్ల శేఖర్, సురేందర్ నాయుడు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. భారీ సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని భక్తి, శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో ఫతేనగర్ ప్రాంతం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

# కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు నల్ల లేబర్ కోడ్ ల వల్ల కార్మికుల జీవితాలు అగమ్యగోచరం

**కార్మికులకు చీకటి రోజు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్**

**బాలానగర్, ఏప్రిల్ 01 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలనగర్ పారిశ్రామిక ప్రాంతంలో దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపు లో భాగంగా సిఐటియు బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ అములు తెస్తు తెస్తున్న చట్టాలు కార్మికులను చీకట్లో జీవించేలా లేబర్ కోడ్ లో తీసుకు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కార్మికుల బ్లాక్ డే గా కార్మికుల కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటాలు కొనసాగుతాయని బడా కార్పోరేట్ సంస్థలకు అనుకూలమైన చట్టాలను చేస్తూ బడా కార్పోరేట్లు మరింత కార్మికుల రక్తాన్ని దోచుకోవడం కోసమే ఈ నాలుగు నల్ల చట్టాలను తెస్తున్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత లేదు, 8 గంటల పని విధానం నుండి 12 గంటల పని విధానం తీసుకువస్తూ యాజమాన్యాలకు అనుకూలమైన నాలుగో లేబర్ కోర్టులు తెచ్చారు. కార్మిక వర్గం తిరగబడే సమయం ఆసన్నమైందని కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ఓటు బ్యాంకుతో బుద్ధి చెప్పాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిచినో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ యాదవ రెడ్డి, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ విద్యార్థులకు వేసవి ఇంటర్న్షిప్ శిక్షణ

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివ స్వరూప రాణి**

**చౌటుప్పల్,ఏప్రిల్ 01, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని ఆదర్శ పాఠశాల మోడల్ స్కూల్ విద్యార్థులకు వేసవి కాలంలో ఇంటర్న్షిప్ కోర్సు ప్రారంభించినట్టు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివ స్వరూప రాణి తెలిపారు. బుధవారం విద్యార్థులకు వ్యక్తిగత గ్రూమింగ్, స్వచ్ఛత, బ్యూటీషన్ రంగంలోని ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శివ స్వరూప రాణి మాట్లాడుతూ... మార్చి 31 నుంచి వొకేషనల్ సబ్జెక్ట్ రిటైల్, బ్యూటీషన్ విద్యార్థులకు బ్యూటీషన్ శిక్షకురాలు, రిటైల్,వొకేషనల్ శిక్షకు రాలి ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్న తెలిపారు. విద్యార్థులు నైపుణ్య శిక్షణ ద్వారా విద్యార్థులు స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చని, ఆధునిక బ్యూటీషన్ రంగంలో స్కిల్ డెవలప్మెంట్ ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులను ప్రాక్టికల్ డెమోలు చూపించి ఉత్సాహపరిచారు. విద్యార్థుల కోసం 10 రోజుల వేసవి ఇంటర్న్షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. విద్యార్థులకు ఈ శిక్షణ కార్యక్రమాలను ఇంటర్న్షిప్ను , ట్రెండ్స్ సంస్థలలో మరియు నూఫా బ్యూటీపార్లర్ లలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం ద్వారా



విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందుతూ, రిటైల్ రంగంలో కస్టమర్ హ్యాండ్లింగ్, సెల్స్ టెక్నిక్స్, స్టోర్ మేనేజ్మెంట్ వంటి అంశాలతో అవగాహన పెంపొందించుకొంటారని అన్నారు. పనితీరు, కంటెంట్ క్రియేషన్, టెక్నికల్ స్కిల్స్ అంశాలను నేర్చుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగుపరచడమే కాకుండ భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు, వొకేషనల్ టీచర్స్ బాలరాజ్, బ్యూటీషన్ టీచర్స్ సంధ్యారాణి తదితరులు ఉన్నారు.

# విభజన హామీలు అమలు చేయాలి..

- తెలంగాణకు న్యాయం చేయండిడి
- లోక్సభలో కేంద్రాన్ని నిలదీసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి
- ఖమ్మం, పాలమూరును పట్టించుకోండి
- భద్రాచలం నుంచి ఆంధ్రా లో కలిసిన నాలుగు గ్రామపంచాయతీలను తిరిగి ఇచ్చేయండి
- కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేసి, కేటీపీఎస్ విస్తరణ పై దృష్టి సారించాలని గళమెత్తిన రామసహాయం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014 అమలుపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్సభలో బుధవారం గళమెత్తారు. విభజన సమయంలో తెలంగాణ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సంస్థాగత, ఆర్థిక, మౌలిక రంగాలకు సంబంధించిన పలు కీలక అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. హామీలు కాగితాలకే పరిమితం కావద్దు విభజన చట్టంలో తెలంగాణ అభివృద్ధి కోసం అనేక హామీలు, కట్టుబాట్లు ఉన్నప్పటికీ, వాటి అమలు ఇంకా పూర్తికాలేదని రఘురాం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హామీలు కాగితాలకే పరిమితం కాకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయి విద్యాసంస్థలు అవసరం తెలంగాణలో ఎన్ఐటి (చీ×ు), ఐఐఎం (××వీ), ఐఐఎస్ఇఆర్ (××ూజు=), సెంట్రల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఉన్న విద్యాసంస్థలను జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలని సూచించారు. పారిశ్రామికాభివృద్ధి, ఐటీ విస్తరణ ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇవ్వాలని, హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్గా ఉన్నందున దాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రస్తావన మహబూబ్నగర్, ఖమ్మం వంటి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సెక్షన్ 94(2) కింద రావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఇంకా పూర్తిగా అందలేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఎప్పుడు..? సెక్షన్ 93 ప్రకారం బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు హామీ ఇంకా నెరవేరలేదని పేర్కొంటూ దీనిపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. నీటి వనరులపై న్యాయం గోదావరి, కృష్ణా నదులు తెలంగాణలోనే అత్యధికంగా ప్రవహిస్తున్నందున, రెండు రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి నది యాజమాన్య బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరారు. కేటీపీఎస్ కు సంబంధించి.. కేటీపీఎస్ (ఖుూా) థర్మల్ పవర్ స్టేషన్కు అదనంగా 825 మెగావాట్ల సామర్థ్యాన్ని పునరుద్ధరించాలని సూచించారు. మౌలిక



సదుపాయాల అభివృద్ధి రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) కోసం.. అదనపు నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ కావాల్సిందే.. వరంగల్కు విమానాశ్రయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, కొత్తగూడెం మరియు ఆదిలాబాద్/పెద్దపల్లి ప్రాంతాల్లో కూడా విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. లి మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. భద్రాచలం గ్రామాల సమస్యపై.. రెండో సవరణలో భద్రాచలం అసెంబ్లీ పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీలు ఆంధ్రప్రదేశ్లో విలీనం కావడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆ గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని కోరారు. ఏపీ సోదర, సోదరీమణులారా.. అది బ్లాక్ డే కాదు.. రెండు రాష్ట్రాల అభివృద్ధికి చక్కటి అవకాశం ఆంధ్రప్రదేశ్ సోదర సోదరీమణులరా.. అని పేర్కొని ప్రత్యేకంగా విన్నపం చేస్తూ... రాష్ట్ర విభజనను ఒక చీకటి రోజుగా చూడవద్దని సూచించారు. ఇది రెండు రాష్ట్రాల అభివృద్ధికి గొప్ప అవకాశమని పేర్కొన్నారు. సమాన న్యాయం చేయాలి.. ఆంధ్రప్రదేశ్కు అదనపు నిధులు ఇవ్వడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే అదే విధంగా తెలంగాణ అభివృద్ధికి కూడా ఈ బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. రెండు రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూడాలని సూచిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.



# విధులు నిర్వర్తించని వైద్యులపై చర్యలు తీసుకోవాలి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి**

**చౌటుప్పల్,ఏప్రిల్01,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు సక్రమంగా నిర్వర్తించని వైద్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు, బుధవారం డి సి హెచ్ ఎస్, యాదాద్రి భువనగిరికి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆస్పత్రికి వచ్చే ప్రసూతి పేషెంట్లను ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయకుండా వారు సొంతంగా నిర్వహిస్తున్నటువంటి ఆసుపత్రికి వచ్చి వైద్యం తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో అయితే సరైన పరికరాలు ఉండవని ఇక్కడికి వచ్చే పేషెంట్లకు సూచిస్తున్నారనితెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేవారంతా బడుగు,బలహీన వర్గాలకు సంబంధించిన కుటుంబాల వారే వస్తారని, ప్రైవేట్ ఆస్పత్రిలో డబ్బులు చెల్లించలేకనే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని, అలాంటప్పుడు ఇక్కడే వైద్యం చేసినటువంటి డాక్టర్లు తమ వ్యాపారం కోసం సొంత ఆసుపత్రికి పంపడం సరైన పద్ధతి కాదని అన్నారు. అలాంటి వైద్యులపై చర్యలు తీసుకొని వారిని ఇక్కడి నుండి బదిలీ చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండే విధంగా చూడాలని, వైద్యులు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, ఉడుత రామలింగం, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, నీళ్ల బిక్షపతి, దాసరి యాదయ్య, దాసరి మనోహర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్లోని మోటార్ సైకిల్ స్టాండ్ ను వికలాంగుల సమాఖ్య కే కేటాయించాలి

**వికలాంగుల ఆధ్వర్యంలో ధర్నా**




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్నటువంటి మోటార్ సైకిల్ స్టాండ్ గత 14 సంవత్సరాలుగా స్తంభాద్రి పట్టణ వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో నడుపుతున్న సంగతి తెలిసినదే. అట్టి స్టాండ్ ను ఈ సంవత్సరం వికలాంగులకు కాకుండా ప్రైవేటు ఏజెన్సీ వారికి కేటాయించటాన్ని వ్యతిరేకిస్తూ, మాకు కేటాయించిన సైకిల్ స్టాండ్ ను మాకే అప్పగించాలని దీని మీద జీవనాధారంగా బతుకుతున్న అనేక వికలాంగ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వ హాస్పటల్ సూపర్ డెంట్ కు మెమోరాండం ఇచ్చి సమస్య తెలియజేయడం జరిగినది. దీనికి సూపర్ డెంట్ సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి సైకిల్ స్టాండ్ ను మీకే అప్పగిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంకు సిఐటియు జిల్లా నాయకులు వై విక్రమ్ మీరా సాహెబ్ బండారు రమేష్ మద్దతు తెలియజేసినారు. కార్యక్రమంలో స్తంభాద్రి పట్టణ వికలాంగుల సమాఖ్య అధ్యక్షులు రామకృష్ణ అంబటి శ్రీను నస్రిన్ చైతన్య ఎన్ పి ఆర్ డి ప్రెసిడెంట్ నాగరాజు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొంచెం ఉప్పలయ్య వెంకన్న మురళి శైలజ భద్రకాళి తదితర సమాఖ్య సభ్యులు పాల్గొనటం జరిగినది.

# క్యాతనపల్లి పరోక్ష ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య ఆదేశం**



**రామకృష్ణాపూర్ ఏప్రిల్ (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ పరోక్ష ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. ఈ నెల 4న జరగనున్న ఎన్నికల దృష్ట్యా బుధవారం ఆయన స్థానిక ఏసీపీ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లతో కలిసి మున్సిపల్ కార్యాలయం, ఎన్నికల వేదికలను పరిశీలించారు. పారదర్శకంగా ప్రక్రియ ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ సాగాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్నికైన కౌన్సిలర్లకు నోటీసులు సమయానికి అందేలా చూడాలని, సమావేశ మందిరంలో కూర్చునే ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ప్రవేశ,నిష్క్రమణ మార్గాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మైక్ వ్యవస్థ, రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భద్రతపై ప్రత్యేక నిఘా ఎన్నికల వేదిక పరిసరాల్లో బారికేడింగ్ పటిష్టంగా ఏర్పాటు చేసి అనవసర గుంపులు చేరకుండా చూడాలని అసిస్టెంట్ ఇంజనీర్‌కు సూచించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి రాకపోకలు సులభంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎటువంటి అనూహ్య పరిస్థితులు తలెత్తకుండా స్థానిక ఏసీపీ, సీఐలు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరోక్ష ఎన్నికలు ఎటువంటి అవాంతరాలు లేకుండా సజావుగా, పారదర్శకంగా జరిగేలా మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ, మందమర్రి సీఐ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

# తమ్మినేని పరామర్శించిన ఎన్టీఆర్ ఫౌండేషన్ బాధ్యులు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రంను నేలకొండపల్లి ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని వారి స్వగృహం తెల్లారిపల్లిలో పరామర్శించారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు తీసుకొని డిశ్చార్జి అనంతరం స్వగ్రామం తెల్లారిపల్లిలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం విధితమే. ప్రస్తుతం తమ్మినేని ఆరోగ్య పరిస్థితి మెరుగుపడడంతో మరి కొద్ది రోజులలో తిరిగి ఆయన పార్టీ కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని, జిల్లాలో పార్టీ పూర్వ వైభవం సాధించేందుకు పార్టీ శ్రేణులకు అవసరమైన దిశా నిర్దేశం చేయాలని వారు ఆకాంక్షించారు. తమ్మినేని పరామర్శించిన వారిలో ఎన్టీఆర్ ఫౌండేషన్ బాధ్యులు పార్టీ నాయకులు చెరువు నరసింహారావు, గుత్త లక్ష్మీనరసయ్య, ఎస్కే జమాల్, మంకెనపల్లి నరసింహారావు, ఎస్ కె అబ్దుల్ ఉన్నారు.



# పూలే అంబేద్కర్ జయంతుల స్ఫూర్తితో కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు




- ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా పాటించండి
- దళిత క్రైస్తవులు ఎస్సి హోదా పై సుప్రీమ్ తీర్పు పునఃసమీక్షించాలి
- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
- టి స్కైలాబ్ బాబు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** 78 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రజల మధ్య కులమత వైశమ్యాలు కొనసాగడం విచారకరమని, సాటి మనుషులంతా నాతో సమానమనే సమానత్వ భావనను పెంపొందించడానికి ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటిస్తూ కులరహిత సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు**

బుధవారం ఖమ్మం ఎన్ ఎస్ పి క్యాంపు సుందరయ్య భవన్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో కులరహిత సాంస్కృతిక ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లాఉపాధ్యక్షులు పాపిట్ల సత్య నారాయణ అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ ఏప్రిల్ 11 జ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కులవివక్ష అంటరానితనాన్ని రూపుమాపాలని కులరహిత సాంస్కృతిక ఉత్సవాల ద్వారా ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 200 గ్రామాలలో వీడీసీల పేరిట అట్టడుగు తరగతులపై దౌర్జన్యాల కొనసాగుతున్నాయని తక్షణమే ప్రభుత్వం విడిసి లను నిషేదించాలని డిమాండ్ చేశారు. గత పదేండ్ల కాలంలో 143 కులదురహంకార హత్యలు జరిగాయని దళితులు పేదలపైన రోజురోజుకి దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని చెప్పారు. కులరహిత సాంస్కృతిక ఉత్సవాలలో జానపద కళాకారులు డప్పు కళాకారులు వివిధ సాంస్కృతిక రూపాలు హాజరుకావాలని కోరారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ గణాంకాల ప్రకారమే దేశవ్యాప్తంగా నెలకు 10000చొప్పున దళితులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని చెప్పారు ఈ దౌర్జన్యాలను అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు పైగా వాటిని ప్రోత్సహించే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయని చెప్పారు. కేంద్ర బిజెపి సర్కార్ వైఫల్యం వల్ల సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు గ్యాస్ కొరత ఏర్పడిందని తద్వారా విద్యార్థులకు భోజనం వడ్డనా ఇబ్బందిగా మారిందన్నారు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంటకాలు కూడా మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పారు గ్యాస్ కొరతకు నరేంద్ర మోదీ ప్రభుత్వం అమెరికాతో అంటకాగుతున్న లొంగుబాటు వైఖరి కారణమని చెప్పారు. పుట్టుకతో వచ్చే కులం కులవివక్ష అంటరానితనం కొనసాగుతూ మతం మారారనే పేరుతో దళితులకు ఎస్సి హోదా ఉండదని సుప్రీంకోర్టు తీర్పు రావడం దళితులపై ముప్పేట దాడి చేయడమేనని అన్నారు మతకోణంలో తీర్పులు రావడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు రాజ్యాంగంలోని 25 ఆర్టికల్ 15 ఆర్టికల్‌ను ఈ తీర్పు అవమానిస్తుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం బెంచ్ కి వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలని అన్నారు కులరహిత సాంస్కృతిక ఉద్యమాలలో కుల వివక్ష అంటరానితనాన్ని వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కవులు కళాకారులు మేధావులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక సారథి కళాకారులు ఏప్రిల్ మొత్తం కుల వివక్ష అంటరానితనంపై ప్రజల్లో చైతన్యం చేయడానికి ప్రభుత్వమే విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు గరికపాటి నరసింహారావు అనే ప్రవచనకర్త పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కోడిగుడ్డు పెట్టడంపై అహంకారపూరిత అవమానకరమైన వ్యాఖ్యానాలు చేశారని తక్షణమే తన వ్యాఖ్యాలను ఉపసంహరించి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాన్ని కించపరుస్తూ మాట్లాడిన ఆయనకు పద్మశ్రీ అవార్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు మార్చి 20న మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దళితులను భారీ ద్రోహానికి గురి చేసిందని, గత బడ్జెట్లో 40,000 కోట్ల రూపాయల కేటాయిస్తే ఈ బడ్జెట్లో కేవలం 11784 కోట్లు మాత్రమే కేటాయించి 70% నిధులు భారీ కోత విధించి దళితులకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు గత బడ్జెట్లో కేటాయించిన వాటిలో 3200 కోట్ల రూపాయలు దారి మళ్లించారని విమర్శించారు. ప్రభుత్వ కేటాయింపులు విడుదల ఖర్చులకు మధ్యల ఎక్కడ పొంతన ఉండటం లేదని అన్నారు. సీఎం ఆపెక్స్ బాడీ సమావేశం నిర్వహించి మొత్తం బడ్జెట్ కేటాయింపులు విడుదల ఖర్చు పైన శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుప్రధాన కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్ నందిపాటి మనోహర్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు ప్రముఖ అంబేద్కర్ వాది గుంటేటి వీరభద్రం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస రావు సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ నవీన్ రెడ్డి ఎండి బషీర్ దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కర్నేకంటి రామారావు కొలుపుల కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీర రాఘవులు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీను నకిరేకంటి చిరంజీవి జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ ఎస్కే సైదులు వర కుమార్ పోతరాజు జార్జి పగిడిపల్లి వెంకట్రావు ఆరెంపుల ఉప్పలయ్య మేడి భిక్షం దాట్ల రాంబాబు మేడి రవి సుభాష్ కిరణ్ ఎస్ రాంబాబు నాగరాజు



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి నాణ్యమైన విద్యను పొందండి

- మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి
- విస్తృతంగా డిగ్రీ కళాశాల అడ్మిషన్ల ప్రచారం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలు, పరిసర ప్రాంతాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు నేలకొండపల్లిలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో చేరాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి అన్నారు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి ఆధ్వర్యంలో అధ్యాపకులు 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వాడ తిరుగుతూ కళాశాల యొక్క సౌకర్యాలను వివరిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఏకైక మోడల్ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి మండలంలోనే ఉందన్నారు. 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కళాశాలలో విశాలమైన తరగతి గదులు, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు ఉన్నాయని, విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు టాస్క్, కెరీర్ గైడెన్స్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్స్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా కళాశాల ప్రాంగణంలోనే బాలికలకు, బాలురకు వేర్వేరు వసతి గృహాలు ఉన్నాయన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్య బోధనను అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో ఉన్న అధునాతన సౌకర్యాలను ఈ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొడ్డు వసంతను మర్యాదపూర్వకంగా కలిసి ముజ్జుగూడెం గ్రామంలోని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాలలో చేర్పించడానికి తమ వంతు కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక బృందం, కళాశాలలో చదివే ముజ్జుగూడం గ్రామ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల దొంగ అరెస్ట్

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్:** మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు



పాల్పడుతున్న నేరస్థుడిని పోలీసులు అరెస్ట్ చేసి రూ. 1.5 లక్షల విలువైన 31 కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ సీఐ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేటకు చెందిన సందీప్‌కుమార్ రెడ్డి (24), బాచుపల్లి సాయినగర్ నివాసి, ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి రాత్రి వేళల్లో హోటళ్లు, హాస్టళ్లను లక్ష్యంగా చేసుకొని గ్యాస్ సిలిండర్లు, ఇతర విలువైన వస్తువులను దొంగిలించి వాటిని విక్రయించి వచ్చిన డబ్బును బెట్టింగ్‌లో ఖర్చు చేస్తున్నాడు. విచారణలో భాగంగా సీసీటీవీ ఫుటేజ్ సేకరించి ఎంఎస్‌సీడీ ఫేస్ రికగ్నిషన్ సాయంతో కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన పాత కేసుతో పోల్చి నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మాదాపూర్, బాచుపల్లి, ఎస్.ఆర్.నగర్, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్లలో నమోదైన పలు కేసుల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు తేలింది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలు తమ ఇళ్లను భద్రంగా తాళాలు వేసుకోవాలని, హోటల్, హాస్టల్ నిర్వాహకులు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారంలో కృషి చేసిన మాదాపూర్ క్రైమ్ టీంను ఉన్నతాధికారులు అభినందించారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ చేయూత

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ,ఏప్రిల్ 1 (క్రైమ్ మిర్రర్):** మహిళల సంక్షేమంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి ఆయన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అలీప్ సంస్థ ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాంప్ ప్రాజెక్టు కింద స్వయం సహాయక సంఘాలు, స్టార్టప్‌లను ఎంఎస్‌ఎంఈలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపారాల కోసం రుణ సదుపాయాలు అందించి మహిళలను ప్రోత్సహిస్తున్నామని వివరించారు. మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి స్వయం ఉపాధి సాధించేలా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని చెప్పారు. అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, కుటుంబాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఎంచుకున్న రంగంలో ప్రతిభ చూపి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు విద్యార్థుల దుస్తుల తయారీ బాధ్యతలు



అప్పగించగా, వాటిని సకాలంలో పూర్తి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎంఎస్‌ఎంఈ ప్రోత్సాహంలో భాగంగా రాంప్ పథకం కింద గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, అలీప్ సంయుక్తంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నాయని తెలిపారు. 1,500 స్వయం సహాయక సంఘాల మహిళలు, 500 అంకుర సంస్థల అభివృద్ధి లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్, నైపుణ్యాభివృద్ధిపై 15 రోజుల శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే సహించేది లేదు

- నాలుగు లేబర్ కోడ్ ల ను ఉపసంహరించుకోవాలి.. సిఐటియు డిమాండ్
- నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే సహించేది లేదని సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో రింగ్ సెంటర్ నందు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్త ఏప్రిల్ ఒకటిన నిర్వహించిన బ్లాక్ డే కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఆశా కార్యకర్తలు మధ్యాహ్న భోజన కార్మికులు వివిధ రంగాలకు సంబంధించిన పలువురు కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభాకరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలు పరచాలని సిద్ధం చేసిందని దానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తమ ప్రభుత్వం అమలు జరపపోదని అసెంబ్లీలో తీర్మానం చేసిందని అన్నారు. ఆ రీతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ తీర్మానం



చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లను అమలుపరచాలా, వద్దా అనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేసిందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను అమలు జరపకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ రానున్న కాలంలో కార్మిక వర్గాన్ని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటంలోకి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కో ఆర్గనైజేషన్ దూదిగం బసవయ్య బేతి శ్రీనివాసరావు గంతాల నాగేశ్వరావు నంద్రు సుధారాణి హైమావతి విజయలక్ష్మి దూదిగం శ్రీను రామకృష్ణ నక్క పుల్లారావు చిన్నానగేష్ ఈశ్వరమ్మ మల్లేశ్వరి వివిధ సంఘాలకు సంబంధించిన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటింటికి సీపీఐ.. మాస్ ఫండ్ సేకరణకు శ్రీకారం

**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 1 (క్రైమ్ మిర్రర్):** ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు బలోపేతం కల్పించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో చేపట్టిన 'ఇంటింటికి సీపీఐ' కార్యక్రమం బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని మాస్ ఫండ్ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేణి శంకర్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడమే ఈ నిధుల సేకరణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన విరాళాలతోనే పార్టీ పోరాటాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర




ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని వారు విమర్శించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. 'ఇంటింటికి సీపీఐ' కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని నాయకులు తెలిపారు. ప్రజలు, వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా విరాళాలు అందించి ఈ ఉద్యమానికి చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




# రాపిడో డ్రైవర్ నిజాయితీ....

### దొరికిన ఫోన్ పోలీసులకు అప్పగింత.....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ రాపిడో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నారు. బుధవారం ఉదయం ఐకియా సమీపంలో రహదారిపై పడి ఉన్న ఒక మొబైల్ ఫోన్‌ను గుర్తించిన రాఘవేందర్ అనే రాపిడో డ్రైవర్, వెంటనే దానిని మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు అందజేశారు. అనంతరం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్ ఆ ఫోన్ యజమాని బాలమురళిని గుర్తించి, ఆయనను స్టేషన్‌కు పిలిపించి సురక్షితంగా ఫోన్‌ను అందజేశారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి ఫోన్‌ను అప్పగించిన రాఘవేందర్‌ను పోలీసులు ఈ సందర్భంగా అభినందించారు.

# కేకేఓసీపీలో కార్మికుల కోసం మజ్జిగ పంపిణీ



### ఎండల నుంచి రక్షణకు జీఎం రాధాకృష్ణ చర్యలు

**మందమర్రి, ఏప్రిల్ 1 (క్రైమ్ మిర్రర్):** పెరుగుతున్న ఎండల నేపథ్యంలో కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కేకేఓసీపీ ప్రాజెక్టులో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని జీఎం రాధాకృష్ణ బుధవారం ప్రారంభించారు. ప్రాజెక్ట్ క్యాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.ఎండాకాలంలో కార్మికులు ఆరోగ్యంగా ఉండేందుకు సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జీఎం తెలిపారు. శరీరానికి అవసరమైన ద్రవాలు అందేలా మజ్జిగ పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. కార్మికుల సంక్షేమం సంస్థకు ముఖ్యమని స్పష్టం చేశారు.రికార్డు బొగ్గు రవాణా కేకేఓసీపీ ప్రాజెక్ట్ సాధించిన రికార్డు స్థాయి బొగ్గు రవాణాను జీఎం కొనియాడారు. మార్చి 31న ఒక్కరోజే 10,909.44 టన్నుల డిస్పాచ్ చేసి కొత్త రికార్డు నెలకొల్పినట్లు తెలిపారు. మార్చి నెలలో మొత్తం 2,30,464 టన్నుల రవాణా జరగడం ప్రాజెక్ట్ చరిత్రలో కీలక ఘట్టమన్నారు.ఈ విజయానికి కార్మికుల కృషి, క్రమశిక్షణ కారణమని ప్రశంసించారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి మరిన్ని లక్ష్యాలను సాధించాలని సూచించారు.కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకటవంశీధర్, సీఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, ఏఐటీయూసీ నాయకుడు రాజేష్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల సంక్షేమానికి చేపట్టిన ఈ కార్యక్రమంపై సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల భరోసా

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** ఆమనగల్ మండలం సీతారాం నగర్ గ్రామపంచాయతీ, పులిగొణిపల్లి తండాలో కలకలం సృష్టించిన తల్లి, కొడుకుల హత్య ఉదంతం తమను కలిచివేసిందని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి విచారం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి పులిగొని పల్లి తండాలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తండాలో నిన్న జరిగిన సంఘటన అత్యంత దారుణమైనదని ఆవేదన వ్యక్తం తెలియజేశారు. నిన్న ఘటనలో గాయపడిన చిన్నారి ప్రణీత ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆమనగల్ కస్తూర్బా పాఠశాలలో చదువుకుంటున్న చిన్న కూతురు పావనిను ఓదార్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ పిల్లల విద్యాభ్యాసం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, అధైర్యపడొద్దని భరోసానిచ్చారు. నిన్న జరిగిన సంఘటన అత్యంత దారుణమైన ఘటన అని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని



పోలీసులను కోరారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి రూ.వేలు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ గంపా వెంకటేష్ గుప్తా రూ. 5వేలు, సర్పంచ్ శ్రీను నాయక్ రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్లకుంట సర్పంచ్ రామచందర్ నాయక్,మాజీ రైతు సంఘం డైరెక్టర్ జోగు వీరయ్య, నాయకులు లాయక్ అలీ, బద్రి నాయక్, మహేష్ గౌడ్, హేమా నాయక్, శాంతి లాల్ తదితరులు పాల్గొన్నారు.

# 15 వేల కిలోమీటర్ల సైకిల్ యాత్రలో సాధువు

### మందమర్రిలో విశ్రాంతి.. యువకుడి ఆతిథ్యం

**మందమర్రి, ఏప్రిల్ 1 (క్రైమ్ మిర్రర్):** దైవ భక్తిని చాటుతూ మహారాష్ట్రకు చెందిన సంజయ్ కారత్ అనే సాధువు 15 వేల కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేపట్టాడు. దేశంలోని 12 జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలనే సంకల్పంతో 2024 నవంబర్ 1న యాత్ర ప్రారంభించిన ఆయన పలు రాష్ట్రాల గుండా ప్రయాణం కొనసాగిస్తున్నారు. గుజరాత్, నేపాల్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 11 జ్యోతిర్లింగాలను ఇప్పటికే దర్శించుకున్నట్లు తెలిపారు. కేదార్నాథ్ వైపు ప్రయాణిస్తున్న క్రమంలో బుధవారం మంచిర్యాల జిల్లా మందమర్రి మీదుగా వచ్చారు.అలసటతో పాత బస్టాండ్ వద్ద



ఉన్న బస్ స్టాప్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను గమనించిన స్థానిక యువకుడు మర్రి శివశంకర్ ముందుకు వచ్చి పరామర్శించారు. అనంతరం తన ఇంటికి తీసుకెళ్లి భోజనం పెట్టి, సన్మానం చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. రహదారి భద్రత దృష్ట్యా సేఫ్టీ జాకెట్‌ను కూడా అందజేశారు.సంజయ్ కారత్ స్వస్థలం మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ కాగా, అక్కడ గోశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లోక కల్యాణం, గోవుల సంరక్షణ కోసం ఈ సైకిల్ యాత్ర చేపట్టినట్లు చెప్పారు.ఇక మర్రి శివశంకర్ కూడా 2022లో సైకిల్‌పై 12 జ్యోతిర్లింగాలను దర్శించుకోవడం విశేషం. ఈ సంఘటన స్థానికంగా ఆసక్తి రేపింది.

# పట్టుతప్పుతున్న పట్టణ ప్రణాళిక విభాగం

### శ్రీ రామ్ నగర్ లో అక్రమ నిర్మాణాల జోరు..

### రాఘవేంద్ర, రాజరాజేశ్వరీలో 6 నుండి 7 అంతస్తుల అక్రమ నిర్మాణాలు

**కొండాపూర్ క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ ప్రాంతంలో అద్దెలు అధికం కావడం వల్ల గృహ నిర్మాణదారులు రెండు నుంచి మూడు అంతస్తుల పర్మిషన్ ఉన్నప్పటికీ ఆశకు పోయి పరిమితికి మించి 6 నుండి ఏడు ఫ్లోర్లు అదనపు అంతస్తుల నిర్మాణాలు చేస్తున్నారు . రాఘవేంద్ర , రాజరాజేశ్వరి ఏ. బి. సి. కాలనీలు మరియు శ్రీరామ్ నగర్ కాలనీ ఏ .బి .సి లో జోరుగా అక్రమ నిర్మాణాలు ఉదయిస్తూనే ఉన్నాయి. శ్రీరామ్నగర్ బి, బ్లాక్ ప్లాట్ నెంబర్ 332,331 మరియు 1015 ఆర్ అంతస్తులు బిల్డింగ్ నిర్మించడం జరిగింది . స్థానిక ప్రజలు సీనియర్ సిటిజన్లు ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు పట్టణ ప్రణాళిక విభాగం చర్యలు తీసుకోవడం తో విచ్చలవిడిగా నిర్మిస్తున్న భవనాల వల్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పొంగి పొర్లుతూ దుర్గంధం వెదజలుతున్నాయి. ట్రాఫిక్ సమస్యలు, ప్రధానంగా ప్రజలు నీటి వినియోగం ఎక్కువ గా అవడం తో బోర్లు ఎండిపోయి ట్యాంకర్ ల పై ఆధారపడాల్సిన పరిస్థితి ఉత్పన్నమయ్యింది పార్కింగ్ సౌకర్యం లేకుండా నిర్మిస్తున్న పట్టించుకొని జి హెచ్ ఎం సి అధికారులు, ప్రజా పాలనలో ప్రజలకు న్యాయం చేయవలసిన డిప్యూటీ కమిషనర్ . అసిస్టెంట్ సిటీ ప్లానర్. టౌన్ ప్లానింగ్ విభాగం విధులలో భాగంగా పర్యవేక్షించకపోవడం వల్ల జిహెచ్ఎంసి ఆదాయానికి గండి పడుతుంది. డ్రైనేజ్ సమస్యలు ట్రాఫిక్ జామ్ ఉత్పన్నం



కావడంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో లోపమా 100 నుండి 200 మరియు 300 గజాలలో పరిమితికి మించి అంతస్తుల మీద అంతస్తులు వేయడం వల రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాల వల్ల ఎమర్జెన్సీ సేవలను సకాలంలో అ ం ద్ ు కో లే క్ పోతున్నామని స్థానిక వాసులు, ప్రజలు ఆందోళన ను వ్యక్తం చేశారు. మరో వైపు హాస్టల్ నిర్వాహకుల వల్ల నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నివాసితులు వినతి పత్రం లు సమర్పించారు. పరిమితికి మించిన అదనపు అంతస్తుల నిర్మాణాలు బిల్డర్ లకి లాభాలు కలిగిస్తాయి కాలనీ నివాసులు నీటికి మరియు డ్రైనేజీ సమస్యలు, ట్రాఫిక్ జామ్ సమస్యలకి గురవుతున్న విషయం గుర్తించి జి హెచ్ ఎం సి అధికారులు సిబ్బంది కదలి వాటిని కట్టడి చేయాలని స్థానిక నివాసులు సీనియర్ సిటిజన్స్ రిటైర్డ్ ఆఫీసర్లు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

# 46 డివిజన్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 46వ డివిజన్ నందు గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సుమారు 29.50 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించబోవు సిమెంట్ రోడ్లు పనులను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని వారికి అందించడమే మంత్రి తుమ్మల ధ్యేయం అని అన్నారు. స్థానిక జూబ్లీ పుర సారథి నగర్ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని, కావున ప్రజల సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో మంత్రి వర్యులు తుమ్మల గారు రాజీ పడరని గుర్తుజేశారు. ప్రభుత్వ పథకాల అమలులో మరియు అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వల నిర్మాణానికి మరియు సిసి రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మల గారికి, యువ నాయకులు తుమ్మల యుగంధర్ గారికి, మేయర్ గారికి, కమిషనర్ గారికి మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు నాణ్యమైన పనులు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరపాలని కోరారు. మున్ముందు కాలంలో డివిజన్ ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి,ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కురుమ సంఘం అధ్యక్షుడు మరాటి రమేష్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కన్నం రమేష్,శాలివాహన సంఘం అధ్యక్షుడు శనిగరం ఉప్పలయ్య, రజక సంఘం అధ్యక్షుడు గోనెల రవిశంకర్ నాయకులు దయ్యాల నాగేశ్వరరావు,కాటం యాదయ్య,జెట్ట కృష్ణయ్య, బాల్దె నాగేశ్వరరావు, ఎమ్మె రామకృష్ణ,మోటె పాపులు,దయ్యాల రాం మల్లేశం,కెమిడి శ్రీనివాస్,మంగ యాదయ్య, బిజ్జ నరసింహ స్వామి,మరాటి యాదయ్య, తుపాకుల మధు, చింఠం సైదులు, ఎమ్మె రాంబాబు, ఏనుగు వినయ్, మోటె కుమార్, చల్లా సైదులు,కర్రె జనార్ధన్,ఊటుకూరి ఆంజనేయులు,మోటె ప్రవీణ్,రుద్ర సదానందం ఇంజనీరింగ్ అధికారులు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాద సోమయ్య మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు మాద సోమయ్య మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటని వలిగొండ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి అన్నారు,ఆయన చిన్నతనం నుండి పార్టీకి ఆకర్షితులై ముద్దపురం గ్రామానికి చెందిన తను అనేక ఆందోళన పోరాటాలలో మాధ సోమయ్య పాత్ర అనేకమైనదని అన్నారు.ఆనాటి గుర్రం యాదగిరి రెడ్డి ఎమ్మెల్యే నిధుల ద్వారా ఇండ్ల ఏర్పాట్లు తన పాత్ర ఎంతో ఉన్నదని అన్నారు.వారి మరణం పట్ల సంతాప సానుభూతి వ్యక్తం చేస్తూ పార్థవదేహానికి ఎర్ర జెండా కప్పి జోహార్లర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎలగందుల అంజయ్య,ఎల్లంకి మహేష్,పోలపాక యాదయ్య,సర్పంచ్ సామ సరస్వతి రాము



రెడ్డి,ఉపసర్పంచ్ బడక శ్రీనివాస్,కట్ల యాదగిరి,బత్తుల బిక్షపతి,సుద్దాల సాయికుమార్, మారోజు నరసింహ చారి,గుండె గాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధి అల్మాస్గూడ వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉండే సందే భార్గవి, వయస్సు 28 సంవత్సరాలు గత సంవత్సరం డిసెంబర్ 28న ఇంట్లో ఎవరు లేని సమయంలో బయటికి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకొకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధుమిత్రుల వద్ద ఆచూకీ తెలియకపోవడంతో అదృశ్యమైన మహిళ భర్త సందే సదానంద్ ఫిర్యాదు చేయడం జరిగిందని, మహిళా ఆచూకీ తెలిసినవారు మీర్పేట్ పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని మీర్పేట్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.



# ఏసీబీ కి చిక్కిన చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బాలయ్య

- లోక్ అదాలత్ లో కాంప్రమైజ్ కోసం 15వేల రూపాయలు డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు పల్లపు రాంబాబు

**ఎల్బీనగర్ ఏప్రిల్ 1,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మల్కాజ్గిరి కమిషనరేట్ చైతన్యపురి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై బాలయ్య అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో చిక్కారు.కాంప్రమైజ్ అయిన మహిళా వేధింపుల కేసును రంగారెడ్డి జిల్లా కోర్టులో లోక్ అదాలత్ ద్వారా క్లోజ్ చేయించడానికి రూ.15 వేల లంచం డిమాండ్ చేశారు. చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నెం. 363/2025లో పల్లపు రాంబాబు పై మహిళా వేధింపుల కేసు నమోదు చేశారు. ఈ కేసు కాంప్రమైజ్ అయిన అనంతరం దాన్ని లోక్ అదాలత్ ద్వారా క్లోజ్ చేయించడానికి ఏఎస్సై బాలయ్య లంచం డిమాండ్ చేశారు. బాధితుడు పల్లపు రాంబాబు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా.. అధికారులు ముందస్తుగా ట్రాప్ ఏర్పాటు చేసి కోర్టు ప్రాంగణంలోనే




బాలయ్య లంచం తీసుకుంటుండగా రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. అనంతరం ఆయనను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.



## మునుగోడులో అబివృద్ధి పనులు వేగవంతం

- రామకృష్ణాపురంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం
- సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని 14 వార్డు రామకృష్ణాపురం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ప్రారంభించారు..అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళు తున్నాం అన్నారు....వార్డు సభ్యులు బిసం గంగరాజు,.పందుల గంగాధర్,గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో మాజీ ఎమ్మెల్యే కందాల విస్తృత పర్యటన

- నూతన వధూవరులను ఆశీర్వదించిన కందాళ
- బాధిత కుటుంబాల పరామర్శ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి బుధవారం నేలకొండపల్లి మండలంలో వివిధ కార్యక్రమాల్లో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని చెరువుమాదారం గ్రామానికి చెందిన మెట్టెల ఉపేందర్ యాదవ్-నాగమణి కుమార్తె వెంకటసాయి యాదవ్-భవాని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన గుగులోతు నాగయ్య- వీరమ్మ కుమార్తె నాగలక్ష్మి-లాలు వివాహ వేడుకకు, నేలకొండపల్లి గ్రామానికి చెందిన పగిడికత్తుల సుధాకర్ పుల్లమ్మ కుమారుడు నాగరాజు- ఊహ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన బిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ కార్యదర్శి గొలుసు రవిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటానని, అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. సమస్య ఏది వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, మండల సెక్రెటరీ వెన్నెంబోయిన శ్రీను, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి శీలం వెంకటలక్ష్మి, టౌన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, తిరుమలాపురం సర్పంచ్ కమదన ప్రవీణ్, కోనాయిగూడెం సర్పంచ్ కోటి సైదిరెడ్డి, జిల్లా ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు, అనగాని నరసింహారావు, మంగాపురంతండా మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్, మైనార్టీ నాయకులు ఎస్కె హుస్సేన్, 7వ వార్డు నెంబర్ లింగం ఎలమంద, మాజీ వార్డు మెంబర్ కొండ కనక ప్రసాద్, సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, టౌన్ యూత్ నాయకులు గడ్డం గురవయ్య, పి సిద్దు, పి వినయ్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు ఐరిస్ హాజరు కష్టాలు

**హాజరు కోసం అధిక సమయం కేటాయించాల్సి పరిస్థితి**

**పనిదినాలు హాజరు కోల్పోతున్న కార్మికులు**



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో కొత్తగా ప్రవేశపెట్టిన ఐరిస్ ఆధారిత హాజరు విధానం కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. కంటి గుర్తింపు ద్వారా హాజరు నమోదు తప్పనిసరి చేయడంతో సాంకేతిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు కలిసివచ్చి కూలీలకు హాజరు నమోదు కాక పని దినాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. గ్రామాల్లో పని చేసే కూలీలు ఉదయం పనిస్థలాలకు వచ్చినప్పటికీ ఐరిస్ సరిగా పడకపోవడం వల్ల హాజరు నమోదు కావడం లేదు. ముఖ్యంగా కంటి సమస్యలు ఉన్నవారు స్కానింగ్ చేయించుకోవడంలో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. సూర్యరశ్మి ఎక్కువగా ఉండటం, మొబైల్ ఫోన్ సిగ్నల్స్ నాణ్యత లోపించడం వల్ల స్కాన్ పలుమార్లు విఫలమవుతోంది. ఇంటర్నెట్ సిగ్నల్ లేకపోవడం వల్ల హాజరు నమోదు ఆలస్యం అవుతోంది. కొన్ని సందర్భాల్లో గంటల తరబడి వేచి చూసినా హాజరు నమోదు కాకపోవడంతో కూలీలు నిరాశతో వెనుదిరుగుతున్నారు. దీనివల్ల వారికి లభించాల్సిన వేతనాలు నిలిచిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరిగా మేట్ లు కుడా లేకపోవటం, క్షేత్ర సహాయకుల వద్ద ఒకే మొబైల్ ఉండటంతో హాజరు కోసం పెద్ద ఎత్తున క్యూలు ఏర్పడి, పని సమయం వృథా అవుతోంది. అధికారులు హాజరు నమోదు కోసం కఠినంగా వ్యవహరించడం వల్ల కూలీలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులపై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఐరిస్ విధానాన్ని పునర్విమర్శించాలని డిమాండ్ చేస్తున్నారు. పాత విధానమైన గ్రూప్ ఫోటో లేదా బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ హాజరు విధానాన్ని కొనసాగించాలంటున్నారు. అధికారులు , ప్రజాప్రతినిధులు కూలీల సమస్యలను గుర్తించి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొనేలా చూడాలని కోరుతున్నారు. ఉపాధి హామీ పథకంలో పారదర్శకత కోసం తీసుకొచ్చిన ఐరిస్ హాజరు విధానం కూలీలకు భారం కాకుండా సౌకర్యంగా మారేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ మరెమ్మ దేవాలయం లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా గణేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ డివిజన్ పరిదిలోని పంచమి కాలనీ శ్రీ మరెమ్మ దేవాలయం లో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం శ్రీ మణికంఠ సేవా సమితి అన్న ప్రసాద వితరన ట్రస్ట్ ఆధ్వర్యంలో గురు స్వామి సంగమేష్, జిల్లా వెంకటేష్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి జన్మ తీతి ఉత్తరా నక్షత్ర జన్మదినం శబరిమలలో అయ్యప్ప స్వామి విశేష పూజ కార్యక్రమాలు అందుకోవడం అందులో భాగంగా ఇక్కడ ఆయప్పను భక్తి శ్రద్దలతో పడిపూజను నిర్వహించి పల్లకి ఊరేగింపు తోపాటు అన్న ప్రసాద కార్యక్రమంలో నేను పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన కమిటీ సభ్యులకు, అయ్యప్ప కృప ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పట్వారీ శశిధర్, సందీప్, మనేపల్లి గోపి, విజయ్, సత్యనారాయణ, అరుణ్, రాంచెందర్, సందీప్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ పలు అభివృద్ధి పనులకై జిల్లా కలెక్టర్ కు వినతి

**కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 01 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు బస్తీలలో మల్టీపర్పస్ హాళ్ల నిర్మాణం కోసం నిధుల కేటాయింపు, అలాగే వివిధ అభివృద్ధి పనులపై బుధవారము మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినతిపత్రంపై సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అంశాలను పరిశీలించి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కరెంటు స్తంభాల ఏర్పాటు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల అయ్యప్ప స్వామి గుట్టకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం సహకారంతో కరెంటు స్తంభాలు. చిట్యాల మండలం ఊరుమడ్ల నుండి వేంబాయికి పోవు దారిలో ఫకీర్ గుట్ట వద్ద తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానానికి కరెంటు డిపార్ట్మెంట్ ఏడి మాట్లాడి దేవస్థానానికి సరిపడా స్తంభాలు కరెంటు బుడ్డి ఇప్పించడం జరిగింది ఇట్టి విషయంలో సహకరించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం అయ్యప్ప స్వాములు భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కరెంట్ డిపార్ట్మెంట్ వారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లపు బుద్ధుడు, పూజారి నున్న కృష్ణమోహనాచార్యులు, పవన్, దినేష్,నాగరాజు, భరత్, శంకర్, మహేష్, లింగస్వామి, శ్రీశైలం, జగదీష్, కొండ మహేష్, సైదులు, రమేష్, సత్యనారాయణ, నగేష్, సాంబయ్య, రామకృష్ణ, శ్రీను, కృష్ణ, శంకర్, నరేష్, మల్లయ్య మరియు కరెంట్ డిపార్ట్మెంట్ వారు ఉరుమడ్ల వేంభాయ్ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ లో 40.25 కోట్ల ఇంటి పన్ను వసూళ్లు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్లో ఆస్తి పన్ను రూపేణా 40.25 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ బడంగ్ పేట్ సర్కిల్ లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 31 మార్చి 2026 నాటికి ఇంటి పన్ను మొత్తం డిమాండ్ 76.52 కోట్లకు గాను మొత్తం పన్ను వసూలు 40.25 కోట్లు వసూలు చేయబడింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పన్ను చెల్లింపుదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఇంటి పన్నులను చెల్లించడం ద్వారా పట్టణ అభివృద్ధికి సహకరించారని, గత ఆర్థిక సంవత్సరంతో పోల్చినప్పుడు ఈ సంవత్సరం వసూళ్లు గణనీయంగా పెరిగిందని, ఇది ప్రజల్లో పన్ను చెల్లింపులపై పెరిగిన అవగాహనకు నిదర్శనమని, పన్ను చెల్లింపులో సహకరించిన బడంగ్ పేట్ సర్కిల్ పౌరులకు, కాలనీ అసోసియేషన్ సభ్యులకు మరియు పాత్రికేయ మిత్రులకు జిహెచ్ఎంసీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆలయ పునరుద్ధరణకై వినతి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి మీర్పేట్ 60వ డివిజన్ జిల్లెలగూడ కమల నెహ్రూ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి ఆ ప్రాంగణానికి కావలసిన అభివృద్ధి పనులకు ఆలయ ప్రహరీ గోడ ఎత్తుకు, నీటి వసతికి సంబంధించి బోరుకు అలాగే భక్తులకు కావలసిన సదుపాయాల పనుల నిర్మాణానికి వెంటనే శ్రీకారం చుట్టాలని మరియు వివిధ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆ పనులకు సంబంధించి ఆయా శాఖల అధికారులను తక్షణమే ఆదేశించారు. అందులో భాగంగా బడంగ్పేట్ సర్కిల్ -16, డిప్యూటీ కమిషనర్ సరస్వతిని కలిసి వినతి పత్రం అందజేశారు ఆలయకమిటీ సభ్యులు. డిప్యూటీ కమిషనర్ ఎమ్మెల్యే సబితా ఆదేశాల మేరకు వెంటనే స్పందించి ఏఈ మరియు డీఈ లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ దయానంద్, ఆలయ కమిటీ సభ్యులు అలగోని కుమార్, సాయం వెంకటేశ్, మేకల క్రిష్ణ, రాధా క్రిష్ణ, గంట రామకృష్ణ, వది రజినీకాంత్, వనం శ్రీను, గౌతమ్ పాల్గొన్నారు.

నాదర్గుల్ లోని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేసిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సన్మానం చేసిన రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలను శంకర్ రెడ్డి, రాష్ట్ర నేత అందెల శ్రీరాములు యాదవ్ (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)



# సరస్వతీ విద్యాలయంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ విచ్చేసి చిన్నారుల యొక్క ప్రతిభను కొనియాడారు. విద్య యొక్క గొప్పతనాన్ని ,విశిష్టతను అలాగే క్రమశిక్షణతో ఉండాలని తల్లిదండ్రులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం బిఆర్ఎస్ మండలం మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కారం అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రజా ప్రతినిధులుగా , అధికారులుగా వివిధ హోదాలలో వేషధారణతో వారి యొక్క ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ తొర్ర విష్ణు మరియు పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి




తల్లిదండ్రులకు అలాగే చదువు చెప్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఐలయ్య ,పేరెంట్స్ కమిటీ చైర్మన్ బూడిద శేఖర్ గౌడ్ ఉపాధ్యాయులు చెరుకు విష్ణు , సుధాకర్ ,యాసిన్ ,లలిత, సంతోష ,మహేశ్వరి ,సంధ్య, మాధవి, కృష్ణవేణి ,గంగ , లక్ష్మి , రేణుక, లావణ్యలు పాల్గొన్నారు.

# భువనగిరిలో ఇక "30 రూ.లకే" భోజనం తక్కువ ఖర్చులో ఆరోగ్యానికి మేలు చేసే "దావా చాయ్"

**"గోవిందాస్" క్యాంటీన్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, కౌన్సిలర్ షఫీ అహ్మద్**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 01:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి మున్సిపాలిటీ పట్టణంలో సామాన్య ప్రజలకు,నిరుపేదలకు మరియు నిత్యం పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రయాణికులకు ఊరటనిచ్చేలా అతి తక్కువ ధరకే నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు 'గోవిందాస్ క్యాంటీన్' స్థానిక సాధన హై స్కూల్ ఏరియాలో సిద్ధమైంది. ఈ నూతన క్యాంటీన్‌ను మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వార్డ్ కౌన్సిలర్ షఫీ అహ్మద్ బుధవారం ప్రారంభించారు. పెరుగుతున్న ధరల దృష్ట్యా సామాన్యుడు పౌష్టికాహారం తీసుకోవడం భారంగా మారుతున్న తరుణంలో భువనగిరి పట్టణంలోని విద్యానగర్ ఇస్కాన్ టెంపుల్ ఇంచార్జ్ సిద్ది స్వరూప్ దాస్ ప్రభు ఆధ్వర్యంలో కేవలం 30 రూపాయలకే కడుపునిండా భోజనం అందించాలనే సంకల్పంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, గోవిందాస్ క్యాంటీన్లు దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్నాయని భువనగిరి పట్టణంలో పేద ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఈ క్యాంటీన్ పనిచేస్తుందని తెలిపారు. కేవలం భోజనమే కాకుండా, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే 'దావా చాయ్'(మూలికా టీ)ని కూడా ఇక్కడ అందుబాటులోకి తీసుకురావడం విశేషం. అతి తక్కువ ఖర్చుతో ఆరోగ్యాన్ని కాపాడుకునేలా ఈ ప్రత్యేక చాయ్‌ని రూపకల్పన చేశారు. హోటళ్లలో భారీ ఖర్చుతో కూడిన భోజనానికి ప్రత్యామ్నాయంగా, ఇంటి వంటను తలపించేలా పరిశుభ్రమైన వాతావరణంలో ఇక్కడ వంటలు తయారు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నాణ్యతకు ప్రాధాన్యత తక్కువ ధర అయినప్పటికీ రుచి, శుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా భోజనం అందిస్తారని అన్నారు. ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రజలు నిత్యం టీ తాగే అలవాటు ఉన్న వారి కోసం తక్కువ ధరలో ఔషధ గుణాలు కలిగిన 'దవా చాయ్' అందుబాటులోకి తేవడంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి దవా చాయిని తక్కువ ఖర్చుతో అందించే ఔషధ గుణాలు కలిగిన దవా చాయ్ సేవించడంతో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. క్యాంటీన్ ప్రారంభం పట్ల పట్టణ ప్రజలు, కూలీలు మరియు మధ్యతరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒసామాజిక సేవకులు మరియు ప్రైవేటు సంస్థల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు పట్టణంలో మరిన్ని ఏర్పాటు జరగాలని, పేదలకు అండగా నిలవాలని చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్ వెంకట్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్కల ఆదినారాయణ, బాదం ప్రకాష్ గుప్త, కృష్ణ కాంత్, సాయి ప్రశాంత్, శ్రీనివాస్,రమేష్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పస్వామి ఆలయం వద్ద అన్నప్రసాదం వితరణ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున శ్రీ శ్రీ కలియుగ దైవం అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాదం వితరణ కార్యక్రమాన్ని అయ్యప్పస్వామి భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.





## హనుమాన్ దీక్ష స్వాముల సందడి ప్రారంభం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి జోన్ ఆల్విన్ కాలనీ సర్కిల్ పాపిరెడ్డి నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో హనుమాన్ దీక్ష స్వాముల సందడి మొదలైంది. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములు మండల దీక్షలు చేపట్టారు.

**శంకర్ గురు స్వామి ఆధ్వర్యంలో అన్న వితరణ**

శంకర్ గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం హనుమాన్ మాల దీక్ష స్వాముల కోసం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వాములు పెద్ద ఎత్తున హాజరై శ్రీరామ హనుమాన్ భక్తి పాటలతో భజన చేసిన అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## అక్షయ ఎన్‌క్లేవ్ పార్కు స్థలంపై కబ్జాదారుల కన్ను.. హైడ్రా ప్రజావాణి తో చెక్!

**తప్పుడు పత్రాలతో 968 గజాల భూమి కొట్టేసే ప్లాన్**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 01 క్రైమ్ మిర్రర్):** క్రమ కట్టడాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా మరో కీలక విజయాన్ని నమోదు చేసింది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పరిధిలోని బాలానగర్ మండలంలో కోట్ల విలువైన పార్కు స్థలాన్ని కబ్జాదారుల కోరల నుంచి విడిపించి, స్థానికులకు ఊరటనిచ్చింది. బాలానగర్ మండలం పరిధిలోని అక్షయ ఎన్‌క్లేవ్‌లో 1983వ సంవత్సరంలో సుమారు 7.12 ఎకరాల్లో హుడా అనుమతితో లేఅవుట్ వెలిసింది. ఈ లేఅవుట్‌లో నిబంధనల ప్రకారం 968 గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. అయితే, ఈ ఖరీదైన స్థలంపై కన్నేసిన అబ్దుల్ రెహ్మాన్ (అలియాస్ గోపాల్) అనే వ్యక్తి తప్పుడు పత్రాలు సృష్టించి ఆ భూమిని కాజేయాలని చూశాడు. కబ్జాదారుడి ప్రయత్నాలను గమనించిన స్థానికులు, కాలనీ వాసులు హైడ్రా నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. సదరు స్థలం రికార్డుల ప్రకారం పార్కుకు చెందినదని తేల్చారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ (+నవీజ) అక్కడ ప్రహరీ గోడ నిర్మించి, గేటు కూడా ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తించారు. సదరు వ్యక్తి 2019లో అధికార యంత్రాంగం కళ్ళుగప్పి తప్పుడు పత్రాలతో నిర్మాణ అనుమతులు కూడా పొందినట్లు విచారణలో తేలింది. దీనిపై గతంలోనే జీహెచ్ఎంసీ అధికారులతో పాటు సొసైటీ ప్రతినిధులు కూడా కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ కబ్జాదారుడు వెనక్కి తగ్గకుండా పార్కు స్థలంలో నిర్మాణ సామగ్రిని వేసి ఆక్రమణకు సిద్ధమయ్యాడు. ఫిర్యాదులో వాస్తవం ఉందని నిర్ధారించుకున్న హైడ్రా అధికారులు, తక్షణమే చర్యలు చేపట్టారు. పార్కు స్థలంలో వేసిన నిర్మాణ సామగ్రిని తొలగించి, ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అక్కడ ఇది "పార్కు స్థలం - ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరిస్తూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేశారు. కోట్ల విలువైన బహిరంగ స్థలాన్ని కాపాడటంతో అక్షయ ఎన్‌క్లేవ్ నివాసితులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

